త్యాగానికి ప్రతీక బక్రీద్


స్టేషన్‌ఘన్‌పూర్: ఈద్గా వద్ద ముస్లింలతో రాజయ్య


నర్మెట: ప్రార్థన చేస్తున్న ముస్లింలు

స్టేషన్‌ఘన్‌పూర్: బక్రీద్ పండుగను డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు సోమవారం నిర్వహించుకున్నారు. త్యాగానికి ప్రతీక అయిన ఈదుల్‌అజ్ సందర్భంగా ఘన్‌పూర్ ఈద్గాతో పాటు మండలంలోని కొత్తపల్లి, తాటికొండ తదితర గ్రామాల్లోని ఈద్గాల్లో ముస్లింలు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనాలు చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. బక్రీద్ సందర్భంగా గ్రామాల్లో సందడి నెలకొంది. ఘన్‌పూర్‌లో మహమ్మద్ అలీషరీఫ్, ఎండీ.ఖాజామోహినొద్దీన్, రహ్మతుల్లా, మహిపాషా, దస్తగిరి, మైబు, షరీఫ్, యాకుబ్, తాటికొండలో ఎండీ.మగ్దుంఅలీ, అబ్బాస్, అయాస్, సలీమ్, మోసిన్‌అలీ, అరాఫత్, ఎండీ.మతిన్‌అలీ, ముస్తఫాఅలీ, కొత్తపల్లిలో రహముల్లా, షౌకత్, రబ్బాని, రహీమ్, షోయబ్, హైదర్ అలీ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో హాజరైన రాజయ్య

ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ఈద్గాలో ముస్లింలు నిర్వహించిన ప్రార్థనలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మతపెద్దలు, ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ పండుగ అన్నారు. అదే విధంగా మధ్యాహ్నం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోమండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.మహిపాషా నివాసంలో ఏర్పాటు చేసిన బక్రీద్ విందుకు హాజరయ్యారు. ఆకుల కుమార్, మల్లారెడ్డి, సట్ల యాకయ్య, ఎన్నకూస రాంనర్సయ్య, బొంకూరి మహేష్, అరుణ్, నర్సింహరాములు పాల్గొన్నారు.

గ్రామాల్లో..

రఘునాథపల్లి: త్యాగాలకు ప్రతీకగా నిర్వహించే బక్రీద్ పండుగను మండలంలోని గ్రామాల్లో ముస్లింలు నిర్వహించుకున్నారు. మండలంలోని రఘునాథపల్లి, ఫతేషాపూర్, గబ్బెట, ఖిలాషాపూర్, కుర్చపల్లి, గోవర్ధనగిరి తదితర గ్రామాల్లో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చిల్పూరు మండలంలో..

చిల్పూరు: మండలంలో బక్రీద్‌ను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలో ఉదయం ఇమాం సాబ్ సాజిద్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రాజ్‌మహ్మద్, సుకూర్, షకీల్, సయ్యద్ హుస్సేన్, షరీఫ్, నజీర్, అక్బర్ పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల: బక్రీద్ పర్వదినాన్ని మండలంలోని ముస్లింలు నిర్వహించుకున్నారు. కొడకండ్ల, ఏడునూతుల గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హిందువులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

నర్మెటలో..

నర్మెట: మండలంలోని ముస్లింలు త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా దర్గా, మజీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అలయ్ బలయ్‌లతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జమామజీద్ అధ్యక్షుడు అలీమొద్దీన్, జుబేర్ మియా, రఫీ, లల్లా జహీరొద్దీన్, రజాక్, ఫయాజ్, అజీం, అజహర్, జిలాని, షబ్బీర్, అహమ్మద్, జలీం, ఖాజా, షర్ఫొద్దీన్, సనాఉల్లా, మగ్దూం అలీ, ఖరేషి గౌస్ తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: భక్తి విశ్వాసాలు, త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను సోమవారం ముస్లింలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ఈద్గాలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అనంతరం ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


బచ్చన్నపేట: ఆలింపూర్‌లో..


చిల్పూరులో..

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు జరుపుకున్నారు. మజీద్‌ల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండల కేంద్రంలో బక్రీద్‌ను ముస్లింలు నిర్వహించుకున్నారు. మత పెద్దలు పాల్గొని ప్రార్థనలు చేశారు. ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కాగా, మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముస్లిం నాయకుడు ఎం.డీ యాకూబ్ పార్టీ పెద్దలకు తేనీటి విందు ఇచ్చారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పీఏ విజయేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్, భార్గర్ పాల్గొన్నారు.


తరిగొప్పులలో..


పాలకుర్తి టౌన్: తేనేటి విందులో నాయకులు, ప్రజా ప్రతినిధులు


పాలకుర్తిలో..


బచ్చన్నపేట: సెల్ఫీ దిగుతున్న ముస్లింలు

దేవరుప్పులలో..

దేవరుప్పుల: బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని కామారెడ్డిగూడెం ఈద్గా వద్ద మతగురువు ఇనాయిత్ రసూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే కడవెండి, దాదాసాహెబ్‌కాలనీ, పెద్దమడూరు, నీర్మాల, కోలుకొండ తదితర గ్రామాల్లో ముస్లింలు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: బక్రీద్ పండుగను ఆయా గ్రామాల్లో ముస్లింలు జరుపుకున్నారు. స్థానిక ఎస్సై రవియాదవ్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.


కొడకండ్ల: ఏడునూతులలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు


స్టేషన్‌ఘన్‌పూర్: కొత్తపల్లిలో..


రఘునాథపల్లి: ప్రార్థన చేస్తున్న ముస్లింలు


జఫర్‌గఢ్: ముస్లింలతో ఎస్సై రవియాదవ్

యూటీఎఫ్ అధ్యక్ష పదవికి రాజీనామా


రాజు

స్టేషన్‌ఘన్‌పూర్: ఉపాధ్యాయుల పదోన్నతులలో సీనియర్ ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయానికి మనోవేదనకు గురై యూటీఎఫ్ ఘన్‌పూర్ మండల శాఖ అధ్యక్షుడు గజ్జెల్లి రాజు తన అధ్యక్ష పదవికి, యూటీఎఫ్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎస్‌జీటీలు ఇన్ సర్వీస్‌లో డీఈఓల అనుమతులతో ఆరు నెలల జీత నష్టం సెలవులతో బీపీఈడీ కోర్సు పూర్తి చేసి ఎస్‌ఏ, పీడీకి కావాల్సిన అర్హతలు కలిగి ఉన్నారన్నారు. అదేవిధంగా పండిత పోస్టులకు కూడా అర్హత కల్గి ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వం జారీ చేసి ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న అక్రమ జీఓల ద్వారా సీనియర్ ఎస్‌జీటీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కనీసం అప్‌గ్రేడ్ అయిన పోస్టులో కాకుండా అప్‌గ్రేడ్‌కు ముందు ఉన్న ఖాళీ పోస్టుల్లో అయినా ఉమ్మడి సీనియారిటీ ద్వారా ప్రమోషన్ కల్పిస్తారనుకుంటే ప్రస్తుతం ఆ పోస్టులు కూడా అప్‌గ్రేడ్ పోస్టులతో పాటుగా మొత్తంగా వారికే కట్టబెడుతున్నారన్నారు. దాంతో ఎస్‌జీటీలు శాశ్వతంగా ప్రమోషన్లు కోల్పోతున్నారని, సీనియర్ ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయం విషయమై ప్రభుత్వానికి, అధికారులకు, ఎమ్మెల్సీలకు విన్నవించి సమస్యను పరిష్కరించడంలో యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకత్వం విఫలమైందన్నారు. ఎస్‌జీటీలకు ఎమ్మెల్సీ ఓటు లేకపోవడంతో ఎస్‌జీటీలపై చిన్నచూపు చూస్తున్నారని, అందుకే యూటీఎఫ్ మండల అధ్యక్ష పదవికి, శాశ్వత సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

మహిళ చేరదీత



జనగామ రూరల్: మతిస్థిమితం లేక అనారోగ్యంతో బాధపడుతూ రోడ్డుపై ఉన్న మహిళను చేరదీసి జిల్లా ఆస్పత్రిలో చేర్పించి మానవత్వం చాటుకున్నారు అమ్మ ఫౌండేషన్ టీంసభ్యులు. పది రోజుల నుంచి బ్రిడ్జి పక్కన ఎలాంటి ఆదరణ లేకుండా నర్మెట మండలానికి చెందిన రజిత ఉండగా పట్టణానికి చెందిన లక్ష్మణ్ అమ్మ ఫౌండేషన్‌కు సోమవారం సమాచారం అందించారు. స్పందించి ఫౌండేషన్ సభ్యులు పోలీసుల సాయంతో జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. ఈ సందర్భంగా పలువురు అమ్మ టీం సభ్యులను అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణి, భీమ్‌రాజ్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం



రఘునాథపల్లి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. సోమవారం బక్రీద్ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన రషీద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విందులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్యలతో చర్చించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి, నాయకులు మేకల నరేందర్, గాదె రమేష్, నీలం యువరాజ్, గాదె మహేందర్‌రెడ్డి, కావటి భాస్కర్‌యాదవ్, గుగులోత్ కొమురెల్లి, కడారి రవి, కొలిపాక మల్లేష్, పృథ్వీ, తోటకూరి రమేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



పాలకుర్తి టౌన్: విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఫోర్‌మెన్ వీర్యానాయక్, లైన్‌మన్ జాటోత్ రమేశ్ అన్నారు. సోమవారం వారు పాలకుర్తిలో ఏడీ బాలగంగా తిలక్, ఏఈ రణధీర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో విద్యుత్ కనెక్షన్లు పరిశీలించినట్లు తెలిపారు. వినియోగదారులకు రశీదులు ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పాలని అన్నారు. వినియోగదారుల సమస్యలను ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. లైన్‌మన్‌లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు ఐడీలు అందించి ప్రింట్లు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా పేమెంట్ చేసి బిల్లులు వసూలు చేయాలన్నారు. సిబ్బంది ఆర్ రామకృష్ణ, సలేంద్ర సోమన్న పాల్గొన్నారు.

జగన్‌నాయక్ మృతి తీరని లోటు



కొడకండ్ల: మండలంలోని నీలిబండతండా బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు గుగులోత్ జగన్‌నాయక్(51) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందాడు. జగన్‌నాయక్ ఆకస్మిక మృతి బాధాకరమని, అతని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతాపాన్ని తెలిపారు. జగన్‌నాయక్ మృతి పార్టీతో పాటు అతని కుటుంబానికి తీరనిలోటన్నారు. అలాగే జగన్‌నాయక్ మృతి పట్ల మార్కెట్ చైర్మన్ పేరం రాము, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మాజీ సర్పంచ్ భూక్యా విమలసోమానికి నాయక్‌లు కూడా సంతాపాన్ని వ్యక్తం చేశారు.

నివాళి



దేవరుప్పుల: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూడు శంకర్ అకాల మృతి పార్టీకి తీరని లోటని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ జిల్లా చైర్మన్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. మండలంలోని ధర్మగడ్డ తండాలో మూడు శంకర్ మృతదేహానికి పూలమాల వేసి సోమవారం నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భూక్య యాదగిరి, నాయకులు సోమన్న, బానోత్ తుక్యా, పంగ రాములు, బూడిద సురేందర్ తదితరులు ఉన్నారు.

మురుగునీరు వెళ్లేదెలా?



తరిగొప్పుల: మండలకేంద్రంలోని కమ్మరిపేట బేడబుడగ జంగాల కాలనీలో మురుగుకాల్వను కొందరు మట్టితో నింపడంతో డ్రెయినేజీ గుండా మురుగునీరు ముందుకు వెళ్లడం లేదు. కాలనీలోని కొందరు ఆటోలు, ద్విచక్రవాహనాలు వెళ్లడం కోసం వారి ఇంటి ముందు డ్రెయినేజీలో మట్టిని నింపడం జరిగింది. దీంతో వర్షపు నీరు ముందుకు వెళ్లకుండా ఇళ్ల మధ్యలో ఒకే చోట నిలిచిపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి డ్రెయినేజీలోని మట్టి తొలగించి మురుగునీరు ముందుకు పోయేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సర్వేను త్వరగా పూర్తి చేయండి


సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఉమారాణి

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామాల్లో చేపడుతున్న మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఉమారాణి అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో చేపడుతున్న మిషన్ భగీరథ నల్లాల కనెక్షన్ల సర్వేలో భాగంగా మండలంలోని ఇప్పగూడెంలో పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేపడుతున్న సర్వేను ఎంపీడీఓ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో మిషన్ భగీరథ నల్లాల కనెక్షన్ల గురించి సమగ్ర సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి నంబర్ల ఆధారంగా వార్డుల వారీగా ఇంటింటా తిరుగుతూ నల్లాలు ఉన్నాయా, కుటుంబ సభ్యులు ఎందరు ఉన్నారు, సరిపడా నీరు వస్తుందా అనే వివరాలు, ఇంటి యజమాని ఆధార్ కార్డు నంబర్ తదితర వివరాలను నమోదు చేసుకుంటున్నామన్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది సర్వేను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని, వారం రోజుల్లో పూర్తిస్థాయిలో సర్వే చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఎంపీఓ సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, కారోబార్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

శివునిపల్లి రిజర్వేషన్ మార్చాలి


మంత్రి సీతక్కతో చిగురు విజయ్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు చిగురు విజయ్‌కుమార్ సోమవారం ములుగులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని శివునిపల్లి రిజర్వేషన్‌ను మార్చాలని ఆయన మంత్రిని కోరారు. గతంలో జనాభా గణన చేసిన అధికారులు, ఎన్నికల అధికారుల తప్పిదంతో శివునిపల్లి గత పదేళ్లుగా ఎస్టీ రిజర్వేషన్‌గా ఉందని, దానికి ముందు ఐదేళ్లు ఎస్సీ రిజర్వేషన్ ఉందన్నారు. దాంతో పదిహేనేళ్లుగా శివునిపల్లిలో మెజార్టీ జనాభా ఉన్న బీసీలకు సర్పంచ్‌గా చేసే అవకాశం రావడం లేదని వినతిపత్రం ద్వారా తెలిపారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించాలని, శివునిపల్లి సర్పంచ్ రిజర్వేషన్‌ను జనరల్‌గాని, బీసీగాని చేయాలని ఆయన కోరారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు విజయ్‌కుమార్ తెలిపారు.

విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

దేవరుప్పుల: వినియోగదారుల సంక్షేమం కోసం ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని టీజీఎన్‌పీడీసీఎల్ ఇంజనీర్ సుధాకర్ సూచించారు. మండల కేంద్రం తోపాటు సింగరాజుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ప్రజావాణిలో పలువురు వినియోగదారుల నుంచి విద్యుత్ సమస్యలపై దరఖాస్తులను సోమవారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజవర్ధన్ రెడ్డి, సబ్ ఇంజనీర్ ఉదయ్, సిబ్బంది పాల్గొన్నారు.

అల్లా ఆశీస్సులు ఉండాలి

● డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి

జనగామ : తెలంగాణ సమాజానికి అల్లా ఆశీస్సులు ఉండాలని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆకాంక్షించారు. బక్రీద్ పండగను పురస్కరించుకుని జిల్లా కేంద్రం సిద్దిపేట రోడ్డున ఉన్న ఈద్గాలో ముస్లిలతో కలిసి ఆయన ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపి అలైబలై తీసుకున్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జాఫర్ షరీఫ్, జమాల్ షరీఫ్, బనుక శివరాజ్, చెంచారపు బుచ్చిరెడ్డి, లింగాల నర్సిరెడ్డి, బాల్‌రెడ్డి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, అలేటి సిద్దిరాములు, మాసపేట రవీందర్‌రెడ్డి, చెంచారపు కరుణాకర్‌రెడ్డి, అజహరొద్దీన్, అర్షద్ రహమాన్, గౌస్, ముజ్జు, ఇస్మాయిల్, అజార్ పాల్గొన్నారు.

ఘనంగా ఏకాదశి పూజలు

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ గ్రామంలోని స్వయంభూ సిద్దేశ్వరాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఘనంగా పూజలను నిర్వహించారు. సోమవారం పరమ శివుడికి ప్రీతికరమైన రోజు ఏకాదశి తిథి కావడంతో భక్తులు ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. మండలంలోని కేసిరెడ్డిపల్లి, బండనాగారం, కట్కూర్ పలు గ్రామాలలోకల రాత్రి వేళ నగర సంకీర్తన నిర్వహించారు.

పరామర్శ

నర్మెట: కాంగ్రెస్ నాయకుడు పాతూరి మోహన్ రెడ్డి భార్య విజయ (55) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. కాగా, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి సోమవారం నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సరుకులను అందజేశారు. ఆయన వెంట జిల్లా, మండల నాయకులు ప్రజ్ఞాపురం శ్రీధర్, కొన్నె తిరుపతి, పల్లె ప్రభుదాస్, ముక్కెర రాజేష్, కొన్నె అంజనేయులు, బత్తుల కరుణాకర్, సంగి మల్లేష్, తీగుళ్ళ భూపతి రెడ్డి, మహేష్, మడిపెద్ది శ్రీను, శివరాత్రి మహేష్, ప్రజ్ఞాపురం భాస్కర్, చందర్, కరుణాకర్ రెడ్డి, మోహన్, ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వానరాలతో పరేషాన్



ప్రధాన రహదారులు, ఇంటి గేటు ఎదుట గుంపులుగా ఉన్న వానరాలు

జనగామ: పట్టణ ప్రజలను వానరాలు పరేషాన్ చేస్తున్నాయి. రోడ్డువెంట వెళ్లే వారిని హడలెత్తిస్తూ ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా గేటుముందే కాపలా కాస్తున్నాయి. ఆదమరచి ఇంటి ప్రధాన ద్వారం తెరిచి ఉంచితే లోపలకు వచ్చి నానా హంగామా చేస్తున్నాయి. ధర్మకంచ, కుర్మవాడ, అంబేడ్కర్‌నగర్, బాలాజీ నగర్, గోకుల్‌నగర్, శ్రీ సాయి రెసిడెన్సి, జ్యోతినగర్, జీఎంఆర్ కాలనీ ఇలా ప్రతి వార్డులో ప్రధాన రహదారులపై కోతుల గుంపులు కాలనీల వాసులకు గుబులు పుట్టిస్తున్నాయి.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


లింగాలఘణపురం: ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు


బచ్చన్నపేట: సాయం అందజేస్తున్న నాయకులు

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట ఉన్నత పాఠశాలలో 2004-2005 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తోటి స్నేహితురాలు రిజ్వాన్ అనారోగ్యానికి గురికావడంతో అందరు కలిసి సోమవారం రూ.34వేల సాయం అందజేశారు. చిన్ననాటి నుంచి తమతో చదువుకున్న రిజ్వాన్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. కార్యక్రమంలో సతీస్, అశోక్, బరత్, సంపత్, భారద, శ్రీనివాసు, ప్రవీణ్, కుమార్, నరేశ్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

కార్యకర్త కుటుంబానికి..

బచ్చన్నపేట: మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుండు నాగరాజు తండ్రి మల్లయ్య మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని పార్టీ నాయకులు సోమవారం పరామర్శించి రూ.11వేల సాయం అందజేశారు. నాయకులు జంగిటి విద్యానాథ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల సంతోష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సుండు రవీందర్, ఎర్రోళ్ల శివ, యూత్ అధ్యక్షుడు కాయిత గణేష్, కొమ్ము శ్రీధర్, ఆరుగొండ సాయిరాం ఉన్నారు.

‘పాఠశాల’లో కుక్కల స్వైరవిహారం


● భయపడుతున్న విద్యార్థులు

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణ మొక్కలు ఏపుగా పెరిగి ఉండడంతో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ సేదతీరుతున్నాయి. దీంతో పాఠశాలకు వెళ్లే కుక్కలు ఎక్కడ కరుస్తాయోనని విద్యార్థులు భయపడుతున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన హరితహారం మొక్కలు పెద్దగా పెరగడంతో కుక్కలకు నిలయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించిన కుక్కలు రాకుండా చూసి, ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించాలని కోరుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తా..

పాఠశాల ఆవరణలో హరితహారం మొక్కలు ఏపుగా పెరిగి అందులో వీధి కుక్కలు సేద తీరుతున్నట్లు హెచ్‌ఎం కర్ణాకర్, కార్యదర్శి తండ రాంబాబు ద్వారా తెలిసింది. విషయాన్ని ఎంపీడీఓ, ఉపాధిహామీ ఏపీఓ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తా.

- విమల, గ్రామ ప్రత్యేకాధికారి


మొక్కల మధ్య సేదదీరుతున్న వీధి కుక్క (సర్కిల్‌లో)


మొక్కలతో నిండిన పాఠశాల ఆవరణ